మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :215 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 02-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## వారికి ఏకంగా 10 వేలు



నమస్తే హైదరాబాద్ : 2025 కొత్తఏడాది రైతులకు గుడ్‌న్యూస్ చెబుతూ..కేంద్రం రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టింది. ఈసందర్భంగా జరిగిన తొలి కేంద్రకేబినెట్ లో పలు కీలకనిర్ణయాలు తీసుకుంది మోదీ సర్కార్. ప్రకృతి వైపరిత్యాలతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాని ఫసల్ బీమా యోజన పరిధిని పెంచింది. ఇందుకు 69 వేల 515 కోట్లు ఈ పథకానికి కేటాయించింది. ఈ పథకంతో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా పీఎం ఫసల్ బీమా యోజనలో మార్పులు చేశారు. 23 రాష్ట్రాలకు , 4 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ పథకంలో భాగస్వామ్యం ఉంది. అయితే బీమా చెల్లింపు విషయంలో ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం ప్రీమియంను కేంద్రమే భరించబోతోంది. మిగతా రాష్ట్రాల్లో 50 శాతం చెల్లిస్తారు.. మరోవైపు ఎరువులపై సబ్సిడీని పెంచింది కేంద్రం.. విపత్తు తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్.. ఈ సంవత్సరాన్ని రైతు సంక్షేమ సంవత్సరంగా ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. ఫసల్ బీమా యోజన రైతు జీవితాల్లో గణనీయమైన మార్పును తెచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం 11.9 లక్షల కోట్లు గత పదేళ్లలో ఖర్చు చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేసింది కేంద్రం.ఇక డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా 1350 రూపాయలకే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు ప్రధానిమోదీ. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం తమదేనని.. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణమన్నారు. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేయడం%ొ%ఆనందంగా ఉందన్నారు మోదీ.

## హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్.. ఇక అక్కడి వరకు మెట్రో..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి' భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. ఈ రోజు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కోంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్‌కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. గత మల్కాజ్‌గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి మెట్రో ఎండీని ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్ మరియు ఇతర అనుబంధ డాక్యుమెంట్‌ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

## రేవంత్ సర్కార్‌కు హరీష్ రావు వార్నింగ్



నమస్తే హైదరాబాద్ : సంగారెడ్డి, జనవరి 01: రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు రైతు భరోసాను సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా ఎగ్గొట్టారన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడానికి సీఎం, మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం సంగారెడ్డిలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారని.. కానీ ఆయనే నేడు మాట మార్చారని వ్యంగ్యంగా అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి నాలుకకు నరం లేదని.. అందుకే ఆయన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా రైతు భరోసా కోసం అప్లికేషన్లు అడుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల్ని దరఖాస్తుల పేరుతో దోషుల్లా చూస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మళ్ళీ.. పైరవికారులు, కాంగ్రెస్ నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగేలా చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## అదొక లొట్టపీసు కేసు..

నమస్తే హైదరాబాద్ : కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.. తమ పాత్ర తాము పోషిస్తున్నామని.. కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడూ రావాలో అప్పుడే వస్తారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫార్ములా%-%ఈ రేసు కేసు వ్యవహారంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన కేటీఆర్.. ఫార్ములా ఈకేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూద్దామంటూ పేర్కొన్నారు. అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడదన్నారు.. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని.. 7న ఈడీ విచారణకు హాజరుపై తమ లాయర్లు నిర్ణయిస్తారన్నారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని.. తనకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందన్నారు.. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసని.. పాపం.. తనను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తనపై ఇది ఆరో ప్రయత్నమని%ొ% రేవంత్ కు ఏమి దొరకటం లేదంటూ వ్యాఖ్యానించారు. 600కోట్లు సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానమే లేదన్నారు.. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నా.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు.. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్ లో చర్చ జరగలేదన్నారు. తనపై కేసు పెడితే.. రేవంత్ పై కూడా కేసు పెట్టాలంటూ వ్యాఖ్యానించారు.. కేసీఆర్ అప్పుడే వస్తారు..

ప్రస్తుతం తమ పాత్ర తాము పోషిస్తున్నామని.. కేసీఆర్



ప్రజల్లో ఎప్పుడూ రావాలో అప్పుడే వస్తారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ చెప్పారు.. ఓడిపోతే ఏంటా అని.. స్పీకర్ బాధ్యత కేసీఆర్ కి ఫోన్ చేయడమంటూ కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పై సంక్రాంతి తరువాత సుప్రీంకోర్టు కి వెళ్తామన్నారు. ఈ సంవత్సరం ఉప ఎన్నికల రావొచ్చని.. %===%లో 12 వేల కోట్ల కుంభకోణం జరుగబోతుందంటూ ఆరోపించారు.. ఖాజా గూడ లో ఉన్న పేద వాళ్ళను రోడ్ పై వేశారని.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటూ కేటీఆర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు నుంచి ఇప్పటికే ముఖ్యమంత్రికి తిట్లు పడ్డాయని.. లక్ష 38 వేల కోట్ల అప్పులో వేల కోట్ల రూపాయలు ఢిల్లీకి పోతున్నాయని.. పెద్ద పెద్ద కాంట్రాక్టర్ల తో డబ్బులు వసూలు చేసి ఢిల్లీ కి పంపుతున్నారంటూ కేటీఆర్ పేర్కొన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా కేటీఆర్‌కు విషెష్ చెప్పేందుకు సీనియర్ నేతలు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నేతలతో కేటీఆర్ ఆప్యాయంగా మాట్లాడారు.

## ఏకంగా 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్.. కాదు.. కాదు..



నమస్తే హైదరాబాద్ : సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుల తీరుతో ఇటీవల విద్యా శాఖకే మాయని మచ్చలు ఏర్పడుతున్నాయి. ఇక్కడ ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సస్పెన్షన్ కాదు.. ఏకంగా సర్వీస్ నుంచి రిమూవ్ అయ్యారు. ఈ పెద్ద ఎత్తున టీచర్లను తొలగించడం తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి ఎందుకు తొలగించారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!ఉపాధ్యాయులు అంటేనే సమాజంలో నానాటికి ప్రతిష్ట పాలవుతున్నారు. రోజు బడికి వెళ్లి పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు.. అడ్డదారులు తొక్కుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2లో

## మన్మోహన్ స్మారకం కోసం రెండు స్థలాలను ప్రతిపాదించిన కేంద్రం

నమస్తే హైదరాబాద్ : న్యూఢిల్లీ: మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించే ప్రక్రియను కేంద్రం ప్రారంభించింది. రాజ్‌ఘాట్, రాష్ట్రీయ స్మృతి స్థల్‌తో పాటు కిసాన్ ఘాట్ సమీపంలో 2లో

# ఏకంగా 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్.. కాదు.. కాదు..

కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండానే రాజభోగాలు అనుభవిస్తున్నారు. దీంతో విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం. ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె. ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. దీనిపై సమాధానం ఇవ్వాలంటూ ఐదు దఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదు.గైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి.. 16 మంది ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ దీర్ఘకాలికంగా గైరాజరైన 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.

## మన్మోహన్ స్మారకం కోసం రెండు స్థలాలను ప్రతిపాదించిన కేంద్రం

1 నుంచి 1.5 ఎకరాల స్థలంలో స్మారక చిహ్నం కోసం ప్రతిపాదించినట్టు సమాచారం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించారు. ఈ రెండు స్థలాల్లో ఒక స్థలాన్ని ఎంచుకోవాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు అధికారులు సూచించినట్టు తెలుస్తోంది. కొత్త విధానం ప్రకారం, మెమోరియల్ కోసం స్థలాన్ని ట్రస్టుకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుంది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందు ట్రస్టు ఏర్పాటు కావాలి. ట్రస్టు ఏర్పాటయిన వెంటనే భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. నిర్మాణం కోసం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎంఓయూపై సంతకం చేయాలి. కాగా, మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ స్మారకాలు ఉన్న రాజ్‌ఘాట్‌కి సమీపంలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మన్మోహన్ సింగ్ మరణానంతరం స్మారక చిహ్నం నిర్మాణంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా నడిచింది. స్మారక చిహ్నాం కేటాయించే చోటులోనే అంత్యక్రియలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీజేపీ తిప్పికొట్టింది.

## వజ్రేష్ యాదవ్ కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఖయ్యూం



ఘట్కేసర్ జనవరి 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, మేడ్చల్ ఇంచార్జ్ తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు తోట కూర వజ్రేశ్ యాదవ్ గారినీ తన నివాసంలో కలసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షులు మీర్జా అబ్దుల్ పరుఖ్, మేడ్చల్ నియోజకవర్గ మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ అష్రఫ్ అలీ, షేక్ మక్బుల్, మహమ్మద్ షానూర్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ ఆర్యవైశ్య సంఘం క్యాలండర్ ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : చందానగర్ ఆర్య వైశ్య సంఘం వారి నూతన ఆంగ్ల సంవత్సరం -2025 క్యాలెండర్ ను బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం చందానగర్ అధ్యక్షులు పబ్బా మల్లేష్ గుప్తా, జనరల్ సెక్రటరీ కారుపాకుల సంపత్ గుప్త ,కోశాధికారి : జయకృష్ణ గుప్త,పసుమర్తి శ్రీనివాస్ గుప్త ,కె వి మురళీ కృష్ణ గుప్త, కృష్ణమోహన్ గుప్త, శంకర్ రావు గుప్త ,మురళీ గుప్త ,శ్రీకాంత్ గుప్త ,నటరాజ్ గుప్త ,రమేష్ గుప్త ,సుబ్రమణ్యం గుప్త సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మారబోయిన రాజు యాదవ్, అక్తర్,మహమ్మద్ బేగ్, రాజు యాదవ్ , అష్రాఫ్ , రాజ్ యాదవ్,క్రిశాంక్, పవన్, యాసీన్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు , విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో



సంతోషంగా ఉండాలని కోరారు.

## విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న మేయర్

**జన్మదిన సందర్భంగా 800 మంది విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ చేసిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్..**



మేడిపల్లి జనవరి1 (నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జన్మదిన సందర్భంగా బోడుప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తన జన్మదిన సందర్భంగా 800 విద్యార్థులకు సొంత నిధులతో స్కూల్ షూస్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ , బింగి జంగయ్య యాదవ్, రాపోలు రాములు గారు , పులకండ్ల జంగా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మందకృష్ణ మాదిగ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈ రెంటి విజయ్

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు ఈ రెంటి విజయ్. బుధవారం హైదరాబాద్ అంబర్పేట్ లోని డిడి కాలనీలో మందకృష్ణ మాదిగ ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈ రెంటి విజయ్. సందర్భంగా మాట్లాడుతూ, 2025వ నూతన సంవత్సరాన్ని ఎస్సీ వర్గీకరణ సాధన ఈ నూతన సంవత్సరం కు తప్పకుండా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆయన తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారిని తన నివాసంలో బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారనీ ఆయన నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్ మరింత బలపడిందనీ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు

ఆయన చేస్తున్న ప్రగతి దేశానికి మార్గదర్శనం కల్పిస్తాయని,తెలంగాణ ప్రజల కలల నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ తెలిపారు ప్రజల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ పనిచేస్తుందన్నారు .

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుందర్ రాంరెడ్డి, గొడుగు మల్లికార్జున్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) హైదరాబాద్ బంజారాహిల్స్ లో నీ తెలంగాణ భవనంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి,చిన్నమడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు మల్లికార్జున్ ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు 2025వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని తెలిపారు.



## ఘనంగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జన్మదిన వేడుకలు





బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవి కన్వెన్షన్ లో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కుమారుడు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు నియోజకవర్గ అభిమానులు అందరి మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేయర్ జన్మదిన వేడుకలకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై తోటకూర అజయ్ యాదవ్ సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీశ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జిల్లా జడ్జ్ ప్రత్యేక పూజలు



నాగారం, నమస్తే హైదరాబాద్: (జనవరి 1) నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా జడ్జ్ అపూర్వ రవళి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కూరేశ సంతోష్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులు జిల్లా జడ్జీ ని కుటుంబ సభ్యులను శాలువ తో సత్కరించారు. అనంతరం బౌద్ధ క్షేత్రం ను సందర్శించి మ్యూజియంలో భద్రపరిచిన బౌద్ధ సంపదను పరిశీలించారు. ప్రావస్థ శాఖ తవ్వకాల్లో బయల్పడిన బౌద్ధ శిల్పాల యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది యాకయ్య, వీరన్న,కార్తీక్ లు పాల్గొన్నారు .

## చికెన్ పరిశ్రమ వ్యర్థాలతో ప్రజలకు ముప్పు

మూసాపేట, జనవరి 1 : అడ్డాకుల స్నేహ చికెన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థ్యాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని వెంటనే తగు చర్యలు చేపట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామ శివారులోని చెరువు సమీపంలో స్నేహ చికెన్ పరిశ్రమ ద్వారా వెలువడే వ్యర్థాలను ఆయన పరిశీలించి, మాట్లాడారు. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థ్యాలు ఇష్టారాజ్యంగా కాల్వల్లో వదులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బలీదుపల్లి, పెద్ద మునగాల్‌చేడ్ వాగులో కలిసి కలుషితమై సరళాసాగర్ మీదుగా రామన్‌పాడ్ డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు. రామన్‌పాడ్ డ్యామ్ నుంచి సరాఫరా అయ్యే నీరు తాగి ప్రజలు క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. పెద్ద మునగాల్‌చేడ్ శివారులో ఉన్న జహాంగీర్ దర్గా దగ్గర నెమళ్లు, జింకలతో పాటు గొర్రెలు, పశువులు నీటిని తాగి మృత్యువాత పడుతున్నాయన్నార. ప్రభుత్వ నిబంధనలను తూట్లు పొడుస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ పరిశ్రమపై కాలుష్య నివారణ శాఖ అధికారులు పరిశీలించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ వనపర్తి జిల్లా అ?ధ్యక్షుడు వన్నం తిరుపతయ్య యాదవ్, నాయకులు వెంకటన్నగౌడ్, అంజన్నయాదవ్, దేవర శ్రీను, రమేష్‌సాగర్, మల్లేష్‌యాదవ్, మ్యాదిరి రాజు, మహమూద్ పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను





నాగారం, నమస్తే హైదరాబాద్: (జనవరి 01) తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మరియు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కీ శ్రీను నల్లగొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

వరంగల్: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వరంగల్ భద్రకాళీ ఆలయం, వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. అలాగే భద్రాద్రి రామాలయంలో ఈరోజు స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దశావతారాల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్?లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. అలాగే హిమాయత్ నగర్ ఆలయంలో తెల్లవారు జామున 4 నుంచి శ్రీవారి సేవలు, వీఐపీ, సర్వ దర్శనలు ఉ ంటాయని ఏఈఓ రమేశ్?తెలిపారు. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయంలో ఉదయం 7 నుంచి దర్శనాలు, సేవలు మొదలవుతాయని తెలిపారు. ఈ రెండు చోట్ల తిరుపతి లడ్డూ విక్రయాలు ఉంటాయన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ బుధవారం జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మేయర్ అజయ్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారిని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , ఘట్కేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్,ఘట్కేసర్ టౌన్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్,పోచారం మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శ్రీ సాయి నగర్ కాలనీవాసులు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రవీందర్ చారీ, కార్యదర్శి హరిందర్ యాదవ్, ప్రభాకర్ చారీ, నరేందర్, ఇబ్రహీం, నరేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, భాస్కర్, ప్రదీప్, ప్రసన్న రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, రఘురామ్ రెడ్డి, విజయరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## న్యూ ఇయర్ వేళ పుట్టపర్తి సాయిబాబా సన్నిధిలో సాయిపల్లవి..



న్యాచురల్ బ్యూటీ సాయిపల్లవికి దేవుడిపై నమ్మకం ఎక్కువ. అందుకే తరచూ తీర్థయాత్రలు చేస్తుంటుంది. ప్రముఖ దేవాలయాలను సందర్శించుకుంటుంది. ఇటీవలే వారణాసి వెళ్లి అక్కడ కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణదేవీ అమ్మవారిని దర్శించుకుంది సాయి పల్లవి. ప్రత్యేకంగా పూజలు కూడా చేసింది. అంతకు ముందు తన చెల్లి, ఫ్రెండ్స్ తో కలిసి ఆస్ట్రేలియాకు కూడా వెళ్లొచ్చింది. ఇక తాజాగా న్యూ ఇయర్ వేళ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి సాయి బాబాను దర్శించుకుంది సాయి పల్లవి. హీరోయిన్ గా కాకుండా సామాన్యురాలిగా భక్తుల్లో కలిసిపోయి ధ్యానం, భజనలు చేసింది. కొత్త సంవత్సరం పురస్కరించుకుని పుట్టపర్తి సాయిబాబా వారి ప్రశాంతి నిలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే సాయి పల్లవి కూడా అందరి మధ్య కూర్చొని భజనలు చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతోంది. సాయిపల్లవి సింప్లిసిటీని చూసి అభిమానులు, నెటిజన్లు ఫిదా అవుతున్నారు. కాగా సాయిపల్లవి శ్రీ సత్యసాయిబాబా భక్తురాలు. ప్రతి ఏడాది కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా ఆమె పుట్టపర్తి వచ్చి.. బాబా సమాధిని దర్శించుకుంటారు. అంతేకాదు షూటింగుల నుంచి విరామం దొరికినప్పుడల్లా ప్రశాంతి నిలయానికి వస్తుంటుందీ అందాల తార.ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవల సాయి పల్లవి నటించిన అమరన్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ప్రస్తుతం ఆమె అక్కినేని నాగచైతన్యతో తెలుగులో %-%తండేల్%-% సినిమాలో నటిస్తోంది. చందూమొండేటి దర్శకత్వంలో ఈ మూవీ రూపొందుతుంది. ఫిబ్రవరీలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. దీంతో పాటు బాలీవుడ్ లో రామాయణం అనే సినిమాలో సీతగా కనిపించనుందీ న్యాచురల్ బ్యూటీ. నితీశ్ తివారీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్నాడు.కేజీఎఫ్ ఫేమ్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు.

## నిద్రపోయేటప్పుడు ఫోన్‌ని దగ్గర పెట్టుకుంటున్నారా? పెద్ద ప్రమాదం..



ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ జీవితంలో అంతర్భాగమైపోయింది. నేటి కాలంలో దాదాపు అన్ని పనులు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తమ రోజువారీ జీవితంలో కూడా ఫోన్‌ని దూరంగా ఉంచరు. స్మార్ట్‌ఫోన్ మీకు ఎంత ప్రమాదకరం? చాలా మంది ప్రజలు భోజనం చేసేటప్పుడు కూడా తమ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. కొంతమంది నిద్రపోయేటప్పుడు ఫోన్ ఉపయోగిస్తుంటే ప్రమాదమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రపోతున్నప్పుడు మీ ఫోన్ మీ నుండి ఎంత దూరంలో ఉండాలి? దగ్గరగా ఉంటే ప్రమాదమేంటో తెలుసుకుందాం..గత కొన్నేళ్లుగా స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య పెరిగింది. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి చేతిలో ఫోన్ ఉండడంతో గంటల తరబడి ఉపయోగించే పరిస్థితి నెలకొంది. చాలా మంది ఫోన్ వినియోగదారులు %×అర్ఘుస్త్రతీఘుఎ% లేదా %శీబుబఎవ%లో సినిమాల చూస్తు గడుపుతున్నారు. ఇక కొంతమందికి ఫోన్‌ను వృత్తిపరమైన పని కోసం ఉపయోగించడం వల్ల వారు ఫోన్‌ను 24 గంటలు వాడేలా చేస్తుంది.స్మార్ట్‌ఫోన్ వినియోగం చాలా ప్రమాదకరమా?

కొంతమంది వ్యక్తులు ఫోన్ లేకుండా ఉండని పరిస్థితి ఉంది. స్మార్ట్‌ఫోన్ వాడకం మీకు చాలా ప్రమాదకరం. కొంతమంది తమ ఫోన్‌ను తల పక్కన చేతి పక్కన పెట్టుకుని నిద్రపోతారు. అయితే ఇది శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? ఎలాంటి సమస్యలు వస్తాయో చాలా మందికి తెలియదు.

స్మార్ట్‌ఫోన్ మీకు ఎంత ప్రమాదకరం?

ఆరోగ్యం దృష్ట్యా స్మార్ట్‌ఫోన్ చాలా ప్రమాదకరమని నిపుణులు సూచిస్తున్నారు. దాని నుంచి వెలువడే రేడియేషన్ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకే వీలైనంత వరకు దూరంగా ఉంచడం మంచిదంటున్నారు. ఫోన్‌ను మీకు వీలైనంత దూరంగా ఉంచండి. రోజంతా ఫోన్‌ను చూస్తుండటం వల్ల కళ్లపై ప్రత్యేక ప్రభావం చూపుతుంది. ఇది దృష్టిని బలహీనపరుస్తుంది. ఇది మాత్రమే కాదు, ఫోన్‌ల అధిక వినియోగం కూడా నిద్ర సంబంధిత సమస్యలకు ఒక కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఫోన్‌లను అతిగా వాడటం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అలాగే కొంతమందికి మెమరీ లాస్ కూడా ఉంటుంది.

నిద్రపోతున్నప్పుడు ఫోన్ ఎక్కడ ఉంచాలి?

కొందరు వ్యక్తులు రాత్రుల్లో తమ ఫోన్‌ల దగ్గర పెట్టుకుంటారు. ఇది సరైనది కాదంటున్నారు నిపుణులు. ఫోన్‌ను మీ నుండి 3 నుండి 4 అడుగుల దూరంలో ఉంచడం మంచిది. మీరు మీ ఫోన్‌ను దిండు కింద, చేయి దగ్గర లేదా మంచం మీద ఎక్కడైనా ఉంచి నిద్రిస్తే, అది మీ ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని గుర్తుంచుకోండి.

ఇవి గుర్తించుకోండి..

నిద్రపోతున్నప్పుడు ఫోన్ ఉపయోగించడం ఆమోదయోగ్యం కాదు. నిద్రపోవడానికి 2 నుండి 3 గంటల ముందు ఫోన్‌లు లేదా ఇతర గాడ్జెట్‌లకు దూరంగా ఉండాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. అయితే, కొన్ని కారణాల వల్ల మీకు రాత్రిపూట మాత్రమే ఫోన్‌ని చూసే సమయం ఉంటే, మీరు కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని దాన్ని ఉపయోగించవచ్చు.

ఫోన్ స్క్రీన్, కళ్ల మధ్య దూరం ఉంచండి.

రాత్రి మోడ్‌తో ఫోన్‌ని ఉపయోగించండి.


రెప్పవేయకుండా ఫోన్‌ని నిరంతరం ఉపయోగించవద్దు.

## అనంత్ అంబానీ ధరించిన వాచ్ ధరెంతో తెలిస్తే.



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, దిగ్గజ వ్యాపారవేత్త, భారత్‌లోనే అత్యంత సంపద కలిగిన ముకేశ్ అంబానీ- నీతా అంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ అంబానీ మరోమారు వార్తల్లో నిలిచారు. ఈ సారి అతను ధరించిన వాచ్ ఇంటర్‌నెట్ వేదికగా చర్చనీయాంశంగా మారింది. అనంత్ అంబానీ కి వాచ్‌లపై మక్కువ ఎక్కువ అని చెబుతారు. అందుకే ఆయన వద్ద ఖరీదైన వాచ్‌లు పెద్ద సంఖ్యలో ఉంటాయని అంటుంటారు. తాజాగా అనంత్ అంబానీ ధరించిన వాచ్ ఒక అందరినీ ఆకర్షిస్తోంది. దాని ధర తెలిస్తే అవాక్కవ్వాల్సిందే..!అనంత్ అంబానీ తన భార్య రాధికతో కలిసి ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఆ వీడియోలో అనంత్ అంబానీ చేతికున్న వాచ్ స్పెషల్ మరింత స్పెసల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఐస్‌క్యూబ్ మాదిరిగా నీలం రంగులో డయల్‌తో మెరిసిపోతున్న ఆ వాచ్‌పై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.. రిచర్డ్ మిల్లే బ్రాండ్‌కు చెందిన దాని ధర అక్షరాల రూ.22 కోట్లని జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అంతేకాదు.. అనంత్ అంబానీ ధరించిన ఈ తరహా వాచ్‌లు కేవలం మూడే తయారు చేసినట్లు సమాచారం. అందులో ఒకదానిని అనంత్ అంబానీ తీసుకున్నట్టుగా సమాచారం.

## గోవాలో భార్యతో కలిసి ఎంఎస్ ధోనీ డ్యాన్స్..



ప్రపంచ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి ప్రజలు 2024కి వీడ్కోలు పలికారు. 2025కి చాలా కోలాహలంగా స్వాగతం పలికారు. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కూడా నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయాడు. ధోనీ తన కుటుంబంతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో, అతను అర్ధరాత్రి న్యూ ఇయర్ వేడుకల్లో మునిగిపోయాడు. అతనితో పాటు అతని కూతురు జివా ధోనీ కూడా వేడుకలో ఉంది. తన భార్య సాక్షి ధోనితో కలిసి డ్యాన్స్ చేస్తూ కనిపించాడు.మహేంద్ర సింగ్ ధోనీ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. ధోనీ తన కుటుంబంతో కలిసి గోవాలో ఉన్నాడని తెలుస్తుంది. బయటకు వచ్చిన ఆ వీడియోలో ధోని హాట్ ఎయిర్ బెలూన్ ఎగురవేస్తున్నట్లు కనిపించింది. దీన్ని వదిలే సమయంలో ధోనీ కూడా నవ్వుతూ కనిపించాడు. తని కుమార్తె జివా ధోనీ దగ్గర నిలబడి ఉంది.ధోని చుట్టూ చాలా మంది వ్యక్తులు కనిపిస్తున్నారు. 2024కి దుబాయ్‌లో ధోనీ స్వాగతం పలికాడు. న్యూ ఇయర్ సందర్భంగా ధోనీ తన భార్య సాక్షి ధోనీతో కలిసి జోరుగా డ్యాన్స్ చేశాడు. మరో వీడియోలో ధోనీ, సాక్షి ఇతర వ్యక్తులతో కలిసి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. సోషల్ మీడియాలో ధోనీకి సంబంధించిన రెండు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.ధోని 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైరయ్యాడు. ప్రతి సీజన్ ధోని ఐపీఎల్ ఆడుతున్నాడు. ఈ సారీ 2025లో జరిగే ఐపీఎల్‌లో కూడా ఆడుతాడు. తన కెప్టెన్సీలో ఐదుసార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐపీఎల్ టైటిల్‌కు నడిపించిన ధోని, ఐపిఎల్ 2024లో 220.54 స్ట్రైక్ రేట్‌తో 161 పరుగులు చేశాడు. ఇప్పటివరకు 264 మ్యాచ్‌లు ఆడిన ధోని సగటు 39.12, స్ట్రైక్ రేట్ 137.53. 229 ఇన్నింగ్స్‌ల్లో 24 హాఫ్ సెంచరీల సాయంతో 5243 పరుగులు చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..